నేటి దినపత్రిక
18వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,25 జనవరి 2025 8 పేజీలు

## మెల్ బోర్న్‌లో మెరిసిన
# అఫీషియల్ టెన్నిస్ కోచ్ హెన్రీ ప్రవీణ్






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు ఎన్ఆర్ పేటకు చెందిన జెఅండ్‌జె కరుణోదయ విభిన్న ప్రతిభావంతుల సంస్థ ఏలూరు, వంగూరు డైరెక్టర్ హెన్రీ డొమినిక్, మేరీ రత్నదంపతుల కుమారుడు హెన్రి ప్రవీణ్ భారతదేశం తరపున ఆస్ట్రేలియా లోని మెల్ బోర్న్‌లో జరుగుతున్న అంతర్జాతీయ టెన్నిస్ పోటీలకు అఫీషియల్ కోచ్‌గా ఎంపిక య్యారు. ఈ మేరకు భారతజట్టు క్రీడాకారులతో కలిసి మెల్‌బోర్న్ వెళ్లారు.ప్రవీణ్ ప్రస్తుతం హైదరాబాదులో రైల్వే శాఖలో సూపర్ ఇంటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, రైల్వేశాఖలో టెన్నిస్‌కోచ్‌గా కూడా పనిచేస్తున్నారు.ప్రస్తుతం

- తరువాయి 2లో..

# బాలికలు అన్నింటా రాణించాలి

**- ఆడపిల్లలకు బంగారు భవితనిద్దాం**
**- జిల్లా కలెక్టర్‌తో కలిసి బైక్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి**







**ఏలూరు,మేజర్‌న్యూస్:** బాలికలకు సామాజికంగా, ఆర్థికంగా, మానసికం గా భరోసానివ్వాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు.స్థానిక సెయింట్ థెరీస్సా మహిళా కళాశాలలో జిల్లా మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆద్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి)తో కలిసి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. దీనిలో భాగంగా స్థానిక అమరావతి సెంటర్ నుంచి సెయింట్ థెరీస్సా కళాశాల వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని కలెక్టర్ వెట్రిసెల్వితో కలిసి శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ప్రారంభించారు. అనంతరం సంతకాల సేకరణలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి,ఎమ్మెల్యే బడేటి రాధకృష్ణయ్య(చంటి) సంతకాలు చేశారు. ఆడపిల్లలను సంరక్షించి విద్యావంతులను చేస్తామని ఈసందర్భంగా ప్రతిజ్ఞనిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల ఎలాంటి వివక్షలేకుండా చూసేందుకు ఎన్నోచట్టాలు ఉన్నాయన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై చట్టపరంగాచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 46 మంది పిల్లలను దత్తత ఇవ్వడం జరిగిందని తెలిపారు. శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ బాలికలు విద్యావంతులయ్యేందుకు ప్రభుత్వం ఎన్నోఅవకాశాలు కల్పించింద న్నారు. ఎటువంటి వివక్షతకు తావులేకుండా అభివృద్ధి చెందగల సమాజాన్ని సృష్టించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లలకు కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుని అన్నిరంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు -** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సమక్షంలో సెయింట్ థెరీస్సా మహిళా కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో 8మంది బాలికలతో ప్రదర్శించిన లంబాడీ ఫోక్ డ్యాన్స్, 6 మంది బాలికలతో ప్రదర్శించిన ఆడపిల్లలను సేవ్ చేయు థీమ్, 7మంది బాలికలతో అరుపు సాంగ్, తదితర ప్రదర్శనలు అధికారులను,తోటివిద్యార్థులను అబ్బుర పర్చాయి. ఈసందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా,సాంస్కృతిక కార్యక్రమాల పోటీల్లో పాల్గొని గెలుపొందిన బాలికలకు జిల్లా కలెక్టర్ మెమెంటోలు అందజేశారు. సమావేశంలో

- తరువాయి 2లో..



## నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు
# కల్పించాలి

**- మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కోరిన న్యాయవాది శ్రీనివాస్**

**విజయవాడ/నర్సాపురం,మేజర్‌న్యూస్ :** విజయవాడలోనిభారతీయ జనతాపార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వారధి కార్యక్రమంలో రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ప్రముఖ సీనియర్ న్యాయవాది,బారతీయజనతాపార్టీ నాయకులు ,జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వనమాల శ్రీనివాస్ కలసి వినతిపత్రం అందజేశారు. నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వ్యైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, నియోజకవర్గంలోని

- తరువాయి 2లో..

## విజయవాడ ప్రత్యేక కోర్టుకు
# హాజరైన మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** విజయవాడ ప్రజా ప్రతినిధులప్రత్యేక కోర్టుకుశుక్రవారం మంత్రి రామా నాయుడు హాజరయ్యారు.2019 ఆగస్టులో వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్భంధించిన ఆశ వర్కర్లకు న్యాయపరంగా అండగా నిలిచిన మంత్రి రామానాయుడు తో పాటు పలువురు పార్టీ శ్రేణులు పైననాడుఅక్రమ కేసులు నమోద య్యాయి. అప్పటినుంచి గతనాలుగు సంవత్సరాలుగా విజయవాడ ప్రత్యేక కోర్టుకు హాజరవుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆనాడు తమ న్యాయమైన కోర్కెల సాధనకై తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి ఆశ వర్కర్లువెళుతుండగా పాలకొల్లు రైల్వే స్టేషన్ లో బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్భంధించారు. ఎన్నడూ పోలీస్ స్టేషన్ గుమ్మం తొక్కని మహిళలు, గర్భిణీలను సైతం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నాం వరకు విడిచిపెట్టకపోవడంతో వారి కుటుంబ సభ్యులను ఆందోళనకు గురిచేశారు.పోలీస్‌స్టేషన్లో నిర్భందించిన ఆశవర్కర్లైన మహిళలకు కనీసం భోజనం సదుపాయంతో పాటు న్యాయ పరమైన సాయం అందించలేదు. ఆనాటి వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటం చేస్తున్న ఆనాటి ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న రామానాయుడు పై నాడు అధికార పార్టీ ఒత్తిడితో పాలకొల్లు పోలీసులు అక్రమ కేసును బనాయించారు. ఈనేపథ్యంలో మంత్రి రామా నాయుడు కోర్టుకు హాజరు కావలసి వచ్చింది.

**-మంత్రికి న్యాయవాదుల ప్రశంసలు -** కోర్టు బయట మంత్రి రామానాయుడును

- తరువాయి 2లో..

## రహదారుల భద్రతపై
# అవగాహన ఉండాలి





- వాహన చోదకులు నిర్లక్ష్యం కారణంగా కుటుంబాలకు తీవ్ర మనోవేదన
- సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేస్తుంటే ఫోన్ తీసేసుకోవాలి
- హెల్మెట్, సీటు బెల్టు మీకు, మీ కుటుంబాలకు రక్షణ కవచం

**భీమవరం,మేజర్‌న్యూస్:** వాహన చోదకులు నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలతో కుటుంబాలకు తీవ్ర మనో వేదనకు గురి చేస్తున్నారని, రహదారుల భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం స్థానిక పద్మభూషణ్ బివిరాజు కళాశాల ఆడిటోరియం నందు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రహదారుల భద్రత అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రపంచ అంచనాల ప్రకారం ప్రతి రెండు కుటుంబాల్లో ఒక కుటుంబంలోని ఒకరు ప్రమాదాలకు గురి కావడంతో

- తరువాయి 2లో..

# ఘనంగా ప్రారంభమైన జలతరంగిణి క్రీడోత్సవాలు



ఏలూరు,మేజర్ న్యూస్: అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జలతరంగిణి క్రీడోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎన్జీవో అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ జలతరంగిణి క్రీడా మహోత్సవాలను ఏలూరు ఇరిగేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిలకపాటి దేవ ప్రకాష్ ప్రారంభించారు. రెండు రోజుల జరిగే ఈ క్రికెట్, ఇతర పోటీలలో ఏలూరు,విజయవాడధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ ఉద్యోగులు పాల్గొననున్నారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిలకపాటి దేవ ప్రకాష్, జలతరంగిణి క్రీడోత్సవ సాంస్కృతిక కార్యక్రమాల కన్వీనర్ చోడగిరి శ్రీనివాస్,పోలవరం కుడి ప్రధాన కాల్వ డిప్యూటీ ఎస్ఇ రాజు మాట్లాడుతూ నిత్యం పని భారంతో ఉన్న ఇరిగేషన్ ఉద్యోగులకు పని భారం నుంచి ఉపశమనం కలిగించేందుకు జనవరి నెలలో ప్రతి రిపబ్లిక్ డే రోజు ముందుగా ఇరిగేషన్ ఉద్యోగులు జలతరంగిణి పేరుతో క్రీడా మహోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ క్రికెట్ పోటీలు నిర్వహించడం వలన ఉద్యోగులలో మానసిక శారీరక స్థైర్యం పెరగడంతో జరుగుతుందని, విజేతలకు రిపబ్లిక్ డే రోజున ఇరిగేషన్ కార్యాలయంలో బహుమతుల ప్రధాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## వైకల్యం - నివారణపై అవగాహన సదస్సు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు శుక్రవారం మాగంటి ఆంజనేయ సరస్వతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చాటపర్రు నందు 2016 దివ్యాంగుల హక్కుల చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. విజయకుమారి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది మాట్లాడుతూ వైకల్య నివారణ కొరకు ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైకల్యం ముందుగా గుర్తించడం, వైకల్యం వచ్చిన తర్వాత దానిని ఏ విధంగా ఎదుర్కోవాలి అనే విషయాలను తెలిపారు. అనంతరం సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక హక్కులను కల్పించిందని, వాటిని తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని, డి.డి.ఆర్.సి.కేంద్రం ద్వారా క్యాంపు లు నిర్వహించి దివ్యాంగుల గుర్తింపునకు సర్వేలు చేయటం,జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు ఫిజియోథెరపీ ,ఆడియోలాజి, సైకలజి సేవలు ఉచితంగా అందిస్తామని తెలియచేసారు. మరింత సమాచారం కొరకు 08812 -249297, 7386565469 నెంబర్ కి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవాడ ప్రత్యేక కోర్టుకు హాజరైన మంత్రి రామానాయుడు

మొదటిపేజి తరువాయి

పలువురు న్యాయవాదులు కలిసి విజయవాడ బుడమేరుకు గండ్లుపూడిక సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఈదురు గాలులతో కూడిన తుఫాన్లో రాత్రింబవళ్లు గట్టుపైనే ఉండి పడిన్రశమను, కష్టాన్ని గుర్తుచేస్తూప్రశంసలు కురిపించారు.

## గుట్లపాడులో ఎన్సీడీ 3.0 కార్యక్రమం తనిఖీ



**భీమవరం, మేజర్న్యూస్:** భీమవరం మండలం గుట్లపాడు గ్రామాన్ని జనవరి 24న జిల్లా కార్యక్రమాల అధికారి డాక్టర్ సి. హెచ్. ధనలక్ష్మి సందర్శించి, ఎన్సీడీ 3.0 కార్యక్రమాన్ని పరిశీలించారు. లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి వ్యాధుల వివరాలను సేకరించి, సహాయకుల సమాచార నమోదును పరిశీలించారు.సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి, ఎన్సీడీ 3.0 కార్యక్రమం క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లవానితిప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఏ. అరుణ రాణి, ఆరోగ్య సహాయకులు అప్పారావు, జిల్లా మహమ్మారి నియంత్రణ అధికారి సుభాష్, పర్యవేక్షకులు, నర్సులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.తనిఖీ సందర్భంగా సేవల నాణ్యతను మెరుగుపరచడానికి సూచనలు అందజేసినట్లు అధికారులు తెలిపారు.

## నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

మొదటిపేజి తరువాయి

పేద ప్రజలు ఇటీవల కాలంలో వైరల్ ఫీవర్ పేరుతోప్లేట్లెట్స్ డౌన్ అయిపోయాయని,డెంగ్యూ కారణంగా ప్రయివేట్ ఆసుపత్రి లో 50 వేల నుండి 60 వేల వరకు వైద్య ఖర్చులు నిమిత్తము చెల్లించటానికి ఎంతో మంది అప్పులపాలు అయ్యారని వినతి పత్రంలో పేర్కొన్నారు. పేదలకు వైద్యం అందని ద్రాక్షగా తయారయ్యిందని, కావున పేద ప్రజలకు నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రి లో మెరుగైన వైద్య సేవలు అందేలాగా ఆసుపత్రి లో వైద్యులు, వైద్య సిబ్బంది నియామకాలు చేసి, వైద్యపరికరాలు, మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని శ్రీనివాస్ కోరారు.

## ప్రకృతి వ్యవసాయం చేస్తున్న గోపాలకృష్ణమూర్తికి జాతీయ స్థాయి గుర్తింపు

**ఏలూరు,మేజర్ న్యూస్:** గుండుగొలనుకుంట గ్రామం, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లాకు చెందిన ఓబిలిశెట్టి గోపాలకృష్ణమూర్తి కి జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ని ఓబిలిశెట్టి గోపాలకృష్ణమూర్తి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జైవిక్ ఇండియా అవార్డు-2025ను అందుకున్న గోపాలకృష్ణమూర్తిని ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ సుబ్రమణ్యేశ్వర ప్రకృతి వనరులు,శిక్షణ కేంద్రం ద్వారా కషాయాలు తయారుచేస్తూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఆయనకు అంతర్జాతీయ యోగ్యత కేంద్రం, జైవిక్ ఇండియా అవార్డు-2025ను ప్రకటించింది. ఈ నెల 22న బెంగుళూరులో నిర్వాహకుల నుండి అవార్డ్ అందుకున్నారు. అదే విధంగా ఓబిలిశెట్టి గోపాల కృష్ణ మూర్తి ని ఏలూరు జిల్లా వ్యవసాయ



శాఖ సంచాలకులు, షేక్ హబీబ్ భాషా, ఏలూరు జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్, బి. వెంకటేష్ కూడా అభినందించారు.

## మెల్ బోర్న్లో మెరిసిన అఫీషియల్ టెన్నిస్ కోచ్ హెన్రీ ప్రవీణ్

మొదటిపేజి తరువాయి

ఆస్ట్రేలియాలో జరుగుతున్న అండర్ -14విభాగంలో భారతదేశ జట్టువిజేతగా నిలిచింది. దీనికి ఏలూరులో జన్మించి, ఇక్కడే విద్యాభ్యాసం కొనసాగించిన ప్రవీణ్ అఫీషియల్ కోచ్ గా వ్యవహరించడం పట్ల ఆయన తల్లిదండ్రులతో పాటు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బాలికలు అన్నింటా రాణించాలి

మొదటిపేజి తరువాయి

సెయింట్ థెరీస్సా కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ,డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు,ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, ఐసిడిఎస్ పిడి పి.శారద, డిసిపివో సూర్యచక్రవేణి, జిల్లా యువజన అధికారి దూలం కిషోర్,డిఎస్ డివో శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో డిఇఓ వెంకట లక్ష్మమ్మ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మి, సెరీకల్చర్ డిడి డి.వాణి , జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి.నాగరాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, జిల్లా పంచాయితీ అధికారి కె.అనురాధ, సిడిపివోలు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, కార్యకర్తలు, సెయింట్ థెరీస్సా మహిళా కళాశాల లెక్చరర్లు, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల భద్రతపై అవగాహన ఉండాలి

మొదటిపేజి తరువాయి

కుటుంబ సభ్యులు, ఆప్తులు, మిత్రులకు తీవ్రబాధనుకలుగ చేస్తున్నార న్నారు. జిల్లాలో 2023-24 సంవత్సరంలో 194 మంది ప్రమాదాలు కారణంగా చనిపోయారని, సుమారు 500 మంది ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలను నడిపే వారిని గుర్తించి వారిఫోనుడిపాజిట్ చేసుకు నేందుకు చర్యలు తీసుకోవాలని డిటిఓకి సూచిం చారు. 2001-2002 సంవత్సరంలో నేను కర్నూలు ఆర్డీవోగాపనిచేస్తున్నసందర్భంలో హైదరాబాదు వెళుతూ యాక్సిడెంట్కు గురికావడం జరిగిందని,రెండు రోజులు కోమాలో వుండి జ్ఞప్తికి రావడం జరిగింద న్నారు, ఇలాగే మరికొన్ని ఉదాహరణలు చెబుతూ సమావేశానికిహాజరైన వాహనచోదకులకు అవగాహన కల్పించారు. రహదారుల భద్రతపై అవగాహనకు విష్ణు కాలేజీ విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లను అభినందించారు.

**- 'గుడ్ సమరిటన్ లా' అవగాహన -**

ప్రమాద సమయంలో ఏ వ్యక్తులైన పూర్తి స్వేచ్ఛతో సహాయం చేయవచ్చునని, వారి వివరాలను పోలీస్ సిబ్బందికి గాని, హాస్పిటల్స్ గాని తెలియజేయవలసిన అవసరం లేదన్నారు. హాస్పిటల్ కు తీసుకెళ్లిన సందర్భంలో హాస్పటల్ సిబ్బంది కూడా తీసుకువచ్చిన వారు వివరాలను అడగరాదని, వైద్యం నిరాకరిస్తే సంబంధిత యాజమాన్యంపై క్రిమినల్ చర్యలతో పాటు, లైసెన్సును కూడా రద్దు చేయడం జరుగుతుందని ఈ చట్టంలో ఉందన్నారు. అలాగే వైద్యం ఖర్చులు చెల్లిస్తేనే వైద్యాన్ని ప్రారంభిస్తామని కూడాఆసుపత్రి వర్గాలు నిరాకరించరాదన్నారు. సహాయం చేసిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ గాని, క్రిమినల్ కేసులు గాని పెట్టరాదన్నారు. ప్రమాద సమయంలో భయపడకుండా సహాయాన్ని అందించాలని సూచించారు. జిల్లా రవాణా అధికారి టి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆడపిల్లలు కుటుంబ సభ్యులను పెద్దమొత్తంలో అవగాహన కల్పించగలరనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి ఆడపిల్లలను భాగస్వామ్యలను చేయడం జరిగిందని గుర్తించాలాన్నారు.

అలాగే కళాశాల, పాఠశాలల వాహన చోదకులను కూడా అవగాహనకు ఆహ్వానించడంజరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో విష్ణు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట రామరాజు,సివిల్ ఇంజనీరింగ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ గిరీష్ కుమార్, జిల్లా రవాణా శాఖ ఎంవిఐలు సిహెచ్ వెంకటరమణ, కే ఎస్ ఎన్ ప్రసాద్, ఏఎంవిఐలు ఎంరల్లి కుమార్, ఎన్ఎల్ఎస్ లక్ష్మి, ఎస్వివి సత్యనారాయణ, ఏఎస్పి తేజ,ఎన్వైకే యువ వాలంటీర్ కె.రాజేష్, వివిధ కళాశాలలు, పాఠశాలల వాహనల వాహన చోదకులు, వివిధ కళాశాలల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో మండలంలోని పంగిడిగూడెం పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా న్యాయవిజ్ఞానసదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నపాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పిసురేష్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పట కప్పుడు బాలికలు మారాలని అన్నారు.మహిళలు అంతరిక్షానికి కూడా వెళ్తున్నారని అని గుర్తు చేశారు.సూపర్వైజర్లు మరియు మహిళా సంరక్షణ కార్యదర్శులుమాట్లాడుతూ బాలికలకు చక్కటి ఎదుగుదల, వ్యక్తిగత పరిశు భ్రత, పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. అనంతరం బాలికలు ఎదుగుదల కోసం కేంద్రప్రభుత్వంవారు ప్రవేశపెట్టిన బేటీ బచావో బేటిపడావో అనేనినాదంతో ర్యాలీ నిర్వహించారు.దానిలో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. బాలికలు ఆర్థికంగా ఎదగాలంటే అన్ని విషయాల్లో పాలుపంచుకోవాలని సూచించారు.

భయాన్ని విడిచిపెట్టి నట్లయితే భవిష్యత్ అందంగా ఉంటుందని చెప్పారు.విద్యార్థి దశ నుండే ఈ అలవాటు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండలంలోని అంగన్వాడీ సూపర్వైసర్లు పిమేరీ,లక్ష్మీ రాజ్యం, మణి, మహిళా కార్యదర్శులు నసీమా,కమల ,టి.లక్ష్మి,అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, రాజేశ్వరి, పాల్గొన్నారు.

# చేనేతకు రూ.2వేల కోట్లు కేటాయించాలి




**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు 2వేల కోట్లు రూపాయలు కేటాయించాలని చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని 200 యూనిట్లు ఉచిత కరెంటు కు వెంటనే జీవోను విడుదల చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శనివారపు పేట గ్రామం వీవర్స్ కాలనీ లో చేనేత కార్మికులు ధర్నా నిర్వహించారు అనంతరం జి ఎన్ టి రోడ్డు లోని (సి ఆర్ ఆర్ కాలేజీ ఎదుట) జిల్లా చేనేత ,జోలిశాఖ కార్యాలయంలో చేనేత అభివృద్ధి అధికారి బి హనుమంతరావుకి సంఘం జిల్లా కార్యదర్శి పిచ్చుక ఆదిశేషు నాయకత్వం ప్రతినిధి బృందం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ధర్నాను ఉద్దేశించి ఆదిశేషు మాట్లాడుతూ వ్యవసాయం తరువాత చేనేత ప్రధాన వృత్తిగా ప్రసిద్ధి చెందిన చేనేత పరిశ్రమ కార్పొరేట్ విధానాల వలన సంక్షోభంలో చిక్కుకున్నదని తత్ఫలితంగా చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి ఆకలి చావులు ఆత్మహత్యలకు బలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేనేతపై జీఎస్టీ భారం వేయడంతో చేనేత రంగం మరింత సంక్షోభంలోకి నెట్టబడిందని రాష్ట్రంలో గత ప్రభుత్వం నేతను నేస్తం పథకం షెడ్డు కార్మికులకు సహకార రంగంలో నేత నేస్తున్న కార్మికులకు అమలు తెలపలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి పోతురాజు పేరక చిన్న వెంకటేశ్వరరావు ఎర్ర సాంబశివరావు మాడా వెంకటేశ్వరరావు పడాల నాగరాజుమువ్వల అన్నపూర్ణ ఎర్ర సత్యవతి ఎన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొయ్యలగూడెంలో

# జాబ్ మేళా

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ ,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో ప్రకాశం డిగ్రీ కళాశాల (ఇ.ఏస్.సి), కొయ్యలగూడెంలో ఈనెల 25వ తేదీ శనివారం జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృది సంస్థ ఏలూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్.జితేంద్ర బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ ఫెయిర్ నందు మేధస్సుస్ హెల్త్ సర్వీస్, ఏ.పి.ఎ.సి, ఒరిజియో ఫైనాన్షియల్ కంపెనీ ల ప్రతినిధులు పాల్గొంటరని, సుమారు 180 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిగ్రీ, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18-35 సం. వయసు గల వారు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు9666322032, 91823 42688ను (కమాండ్‌కంట్రోల్‌నంబర్స్- 9988853335, 8712655686, 8790118349, 8790117279) ను సంప్రదించవచ్చున్నారు. ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్ధులు తమ బయడేటా,సర్టిఫికెట్స్ నకలతో హాజరు కావాలని తెలియజేసారు.

# ఒక పాడి పశువు - ఎకరం పొలంతో సమానం

### - కోరుమిల్లి పశువైద్యాధికారి బి.క్రాంతి

**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** ఒకపాడి పశువుఎకరం పొలంతో సమానమని కోరుమిల్లి పశువైద్యాధికారి బిక్రాంతి అన్నారు. శుక్రవారం మండలంలోని బికొండేపాడు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. తొలుత ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కట్టా దానయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యులు క్రాంతి మాట్లాడుతూ రైతులు పశు వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఎదకురాని,చూలు కట్టని, గర్భకోస వ్యాధులున్న 70 పశువులకు వైద్య సేవలందించారు.

దూడలకు, కోళ్లకు నత్తల నివారణ మందు ఏకా వేశారు. ఆల్ట్రా సోనో గ్రఫీ ద్వారా రెండు మాసాలు నిండని 20 పశువులకు చూడు నిర్ధారణ చేశారు. పశు వైద్యులు డాక్టర్ బి క్రాంతి, వైద్య సిబ్బంది ప్రదీప్, రణధీర్, శ్రీధర్ వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మర్రే విఘ్నేశ్వరావు మాట్లాడుతూ పశు సంపద అధికంగా ఉన్న బి కొండేపాడు గ్రామానికి వైద్య అధికారి నిత్యం అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. డాక్టర్ క్రాంతి సేవలు రైతాంగానికి



ఉపయోగకరంగా ఉన్నాయని, ఎప్పుడు పిలిస్తే అప్పుడు వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు.

## షాపులకు సీసీ కెమెరాలు తప్పనిసరి



**కామవరపుకోట,మేజర్ న్యూస్:** స్థానిక భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి గుడి నందు ఎస్సై చెన్నారావు కామవరపుకోటలోని వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కెమెరాలు అవసరంను వివరించారు. ప్రతి ఒక్కరు వారి షాపుల ముందు మెయిన్ రోడ్డుకు అనుసంధానించి ఏర్పాటు చేయవలసినదిగా కోరారు. ఈ మధ్యకాలంలో దొంగతనాలు పెరిగిపోవడం తో సీసీ కెమెరాలు గుర్తింపు వల్ల సమస్యలను త్వరగా పరిష్కరించడం కూడా జరుగుతుందని తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ వందనపు మురళి,కొండూరు శ్రీధర్,కాకి సూరిబాబు, వంకర ఉదయ్ కుమార్,మొదలగువారు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రాథమిక పాఠశాలు కొనసాగింపు



**భీమడోలు,మేజర్ న్యూస్:** వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యావ్యవస్థలో మార్పులు జరుగుతాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో అధికారులు ఆ ప్రయత్నాల కోసం కసరత్తు ప్రారంభించారు. దీనిలో భాగంగా భీమడోలు మండలంలోని వివిధ పాఠశాలలను మండల ప్రత్యేక అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు నాగరాణి. శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి 1 శ్రీనివాసరావు పాఠశాలల పరిస్థితి గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రాథమిక పాఠశాలలు కొనసాగే అవకాశం ఉందన్నారు. దీనిలో భాగంగా ఒకటి, రెండు తరగతులలో తక్కువ విద్యార్థులు గల పాఠశాలలో ఫౌండేషన్ స్కూల్ గా నిర్వహించే అవకాశం ఉందన్నారు. ఇదే పాఠశాలలో మూడు నాలుగు ఐదవ తరగతులు చదువుతున్న విద్యార్థులను సమీపంలో గల మరొక పాఠశాలలో విలీనం చేస్తామన్నారు. వీరు అక్కడికి చేరిన తర్వాత అందుబాటులో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు జరుగుతుందన్నారు. ఈ తరహా పాఠశాలలను బేసిక్ ప్రాథమిక పాఠశాల గా గుర్తిస్తారని చెప్పారు. కార్యక్రమంలో కస్టర్ మొబైల్ రిజర్వు టీచర్లు (సి.ఎం.ఆర్.టి) రమణ, సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

## పాఠశాలల పునర్వ్యవస్థీకరణకు చర్యలు ప్రారంభం




**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** పాఠశాలల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలల విద్యార్థుల సంఖ్య తెలుసుకోవటానికి కొయ్యలగూడెం మండలంలోని అన్ని పాఠశాలలను పరిశీలిస్తున్నట్లు మండల పరిషత్ ప్రత్యేక అధికారి, డివిజనల్ డవలప్ మెంట్ అఫీసర్ ఎం.రాజు పేర్కొన్నారు. ఆయా పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్యాబలాన్ని పరిశీలించడంతో పాటు, వివిధ పాఠశాలల మధ్య విద్యార్థుల సంఖ్యలో గల వ్యత్యాసాలను క్రోడికరించి ఆన్ లైన్‌లో జిల్లా కలెక్టరు వారికి నివేదించడం జరుగుతుందని డిడిఓ రాజు ఈ సందర్భంగా తెలిపారు. జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని అన్ని పాఠశాలను పరిశీలించి, ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యాబలాన్ని అన్ లైన్ లో సరిపోల్చి, ఆ వివరాల ఆధారంగా వ్యత్యాసాన్ని జిల్లా కలెక్టరుకు నివేదిస్తామని ఆయన వివరించారు. కొయ్యలగూడెం మండలంలోని వివిధ పాఠశాలలను ఎం.ఈ.ఓ. సురేష్ తో కలిసి శుక్రవారం ఆయన సందర్శించి, రికార్డులను పరిశీలించారు.

# రోడ్డు భద్రత నియమ నియమాలు పాటించాలి





– ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన సిఐ యు జే విల్సన్,ఎస్సై సుధీర్

ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: వాహనదారులు రోడ్డు భద్రత నియమ నియమాలు పాటించి సురక్షిత ప్రయాణానికి, ఎదుటివారికి అపాయం లేకుండా వాహనాలను నడపాలని ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్,డిఎస్పి డి.శ్రావణ్ కుమార్ ఆదేశాలపై పవిత్ర పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమలలో కాపు కళ్యాణ మండపం వద్ద శుక్రవారం సాయంత్రం స్థానిక ఆటో డ్రైవర్లకు రోడ్ భద్రతా నియమాల గురించి అవగాహన సదస్సును భీమడోలు ఇన్స్పెక్టర్ యు జే విల్సన్, ఎస్సై సుధీర్ జాతీయ రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించినారు.

ముఖ్యఅతి థిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ యుజే విల్సన్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవ త్సరం చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణి స్తున్నారు.ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంతో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు.ప్రధానంగా హెల్మెట్ ధరించకపోవడంతో అనేక మంది మరణిస్తున్నారు. స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు ఎక్కువగా ఆటోలలో ప్రయాణం చేస్తున్నట్లు ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో భక్తులు ఎక్కువగా ఆటోలను వినియోగిస్తున్నట్లు, ఆటో డ్రైవర్ల పరిమితికి మించి ప్రయాణికులను గాని విద్యార్థిని విద్యార్థులు గాని అనుమతించరాదని సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలని, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆటో డ్రైవర్ల పై నమ్మకం ఉంచి వారి పిల్లల భవిష్యత్తును మీ చేతుల్లో పెడితే మీరు నిర్లక్ష్యం వహిస్తే దాని ఫలితం ఆ విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శాపంగా మారకూడదని సిఐ అన్నారు.

## పలుచోట్ల వ్యవసాయ శాఖ అధికారుల తనిఖీలు



**నర్సాపురం రూరల్, మేజర్న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో,ప్రైవేటు డీలర్ల వద్ద ఏకకాలంలో సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఈద అనిల్ కుమారి, మండల వ్యవసాయ అధికారి ఎం.సామ్యూల్ జాన్సన్,ఏఈఓ లక్ష్మీనారాయణలు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం అనంతరం వారుమాట్లాడుతూ రైతులు తగిన సమయంలో కావలసిన మోతాదు మేరకే కొనుగోలు చేయాలని అత్యధిక మోతాదులు కొనుగోలు చేయవద్దని అదేవిధంగా అటువంటి క్రయవిక్రయాలు జరిపిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయాన్ని అమ్మేవారు,కొనేవారు గమనించాలని సూచించారు. గ్రామాలలో పర్యటించి రైతుల వద్ద ఉన్న ఎరువుల నిల్వలను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎక్కడా కూడా ఎరువుల కొరత లేదని అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని ,ఎవరైనా సరే కృత్రిమ ఎరువుల కొరత సృష్టించిన లేదా అటువంటి పుకార్లు పుట్టించిన తగు చర్యలకు బాధ్యులు అవుతారని అన్నారు.

## బాల్య వివాహాలు నిరోధించాలి : తహసిల్దార్ సుభాని



**ముదినేపల్లి,మేజర్న్యూస్** : సమాజంలో బాల్య వివాహాలు నిరోధించేందుకు కృషి జరగాలని తహసీల్దార్ సుభాని అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని ముదినేపల్లి, బొమ్మినంపాడు,వడాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో తాహసిల్దార్ సుభాని మాట్లాడుతూ బాలికలను విద్యలో, అన్ని రంగాల్లో రాణించేందుకు వారికి మానసిక, శారీరక , ఆరోగ్యవంతంగా ఉండేందుకు అవగాహన కల్పించాలన్నారు. బొమ్మినంపాడులో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన,ముదినేపల్లిలో సూపర్వైజర్ ఝాన్సీ బాలికల తల్లిదండ్రులతో బాల్యవివాహాల వలన నష్టాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై రామకృష్ణ , ఎంఈఓ నరేష్ కుమార్ , హెచ్ఎం వై విజయకుమార్ , ఎంపీటీసీ డి,చిరంజీవి,అంగన్వాడి కార్యకర్తలు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలికా సంరక్షణ, పోషణ,విద్య అంశాలపై అవగాహన సదస్సు




ఏలూరు,మేజర్ న్యూస్: జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు ఉపాధ్యాయులు, విద్యార్థులకు 'బాలికా సంరక్షణ, పోషణ,విద్య' అంశాల పైన అవగాహన సదస్సును నిర్వహించినట్లుగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ తెలియజేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు ఏర్పాటు చేసిన ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని విద్యతో పాటు వారి ఆహారం, ఆరోగ్యం, సంరక్షణ పైన దృష్టి సారించాలని సూచించారు. తరచుగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని, అవసరమైన పక్షములో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కౌన్సిలింగ్ నిర్వహిస్తుందని తెలియజేశారు. అలాగే సమాజం అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యం చేస్తున్నప్పటికీ బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, వెట్టిచాకిరి మొదలైన సాంఘిక దురాచారాలు అక్కడక్కడ కనిపిస్తున్నాయని వీటిని నివారించడానికి అధికారులతో పాటు ప్రజలు కూడా భాగస్వామి కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో డి.నాగరత్నం, డిస్ట్రిక్ట్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి.నవీన, ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ రాధాకృష్ణ సిడబ్ల్యుసి ఇంచార్జి చైర్మన్ పి.వెంకటేశ్వరరావు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. ఎన్.వి.మునేశ్వరరావు,క్రాఫ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బి రవిబాబు, ప్యానల్ లాయర్ కూనా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## బాలికా దినోత్సవం సందర్భంగా దంత వైద్య కళాశాల విద్యార్థుల ర్యాలీ





**పెదవేగి,మేజర్ న్యూస్ :** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాల విద్యార్థులు దుగ్గిరాల నుండి దంత వైద్య కళాశాల వరకు ప్లకార్డును పట్టుకొని బాలికల సాధికారతను, ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను తెలుపుతూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెక్రటరీ కరస్పాండెంట్ రెవ. ఫాదర్. జి.మోజెస్, ప్రజాదంత వైద్య విభాగం హెచ్. ఓ.డి. డా.పావన సంధ్య బాలికల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం జరిగింది. ప్రిన్సిపల్ డా.ఎన్ స్లీవరాజ్, కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రెవ. ఫాదర్ ఫెలిక్స్ ఎంతగానో ప్రోత్సాహించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాదంత వైద్య విభాగం స్టాఫ్, హౌస్ సర్జన్లు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి

– ఎమ్మెల్యే మద్దిపాటి,గన్ని



**భీమడోలు,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పనతో పాటు, వారిని పారిశ్రామికవేత్తలు,వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సహాయ సహకారాలను అందజేస్తుందని, వాటిని సద్వినియోగపరచుకోవాలని గోపాలపురం శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజు, టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కోరారు. భీమడోలు జంక్షన్లో గల ప్రముఖ భోజనం హెూటల్ శ్రీ రాజా హెూటల్స్ అనుబంధంగా వారి కుటుంబ సభ్యులు భీమడోలు జంక్షన్లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వరలక్ష్మీ జ్యువెలర్స్, వెండి బంగారు ,నగల దుకాణాన్ని వారు శుక్రవారం ప్రారంభించారు. విక్రేతలుగా వ్యవహరించి తొలి వ్యాపార లావాదేవిని నిర్వహించారు. ఈ సందర్భంగా షాపు యజమాని సవలం రాముతో మాట్లాడారు. ఈ నేపథ్యంలో పలువురికి ఉపాధి కల్పించిన యజమానిని అభినందించారు. నాణ్యమైన వస్తువులు సకాలంలో తయారుచేసి వాటిని వినియోగదారులకు అందజేసి వారి ఆదరణాభిమానాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో భీమడోలు సొసైటీ మాజీ అధ్యక్షులు గన్ని నాగగోపాలరావు, కరణం పెద్దిరాజు, దేవరపల్లి వీరాస్వామి చౌదరి, లంకా సత్తిబాబు, పుల్లయ్య నాయుడు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## వార్డులలో పర్యటించిన కమిషనర్



**నరసాపురం, మేజర్న్యూస్ :** పురపాలక సంఘం కమీషనర్ యం అంజయ్య శుక్రవారం పట్టణంలోని 3,7, 17 వ వార్డ్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణములో పారిశుధ్య నిర్వహణ తనిఖీ చేశారు. 3 7.17వ వార్డు లలో కూడా తనిఖీ చేశారు. వార్డులలో శానిటేషన్ సరిగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. బస్టాండ్ ఏరియా శివాలయము నందు శానిటేషన్ ను పర్యవేక్షణ చేశారు.ప్రతి రోజు ప్రత్యేక శానిటేషన్ నిర్వహించాలని సచివాలయ వార్డు శానిటేషన్ %డ% ఎన్విరాన్మెంట్ సిక్రేటరీలను ఆదేశించారు. అనంతరం పురపాలకసంఘ పరిధిలో అన్నా కాంటిన్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మార్కులు,ర్యాంకులే కాదు - ఆటలు,పాటలు కూడా అవసరం








**- వైభవంగా 5వ హేలాపురి పిల్లల బాలోత్సవం**

**- జేసి ధాత్రి రెడ్డి ,ఎమ్మెల్సీ పి.గోపీమూర్తి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** రంగు రంగుల దుస్తుల్లో, రకరకాల వేషధారణలో విద్యార్థులు, వారి పక్కనవారితల్లిదండ్రులు,బంధువులు,ఆటలు, పాటలు, సరదాలు, సంబరాలు పోటీలు, పొగడ్తలు, కేకలు, కేరింతలతో తొలిరోజు పిల్లల సంబరాలు అంబరాన్ని తాకాయి. హేలాపురి బాలోత్సవం 5 వ పిల్లల సంబరాలు వట్లూరులోని సిద్ధార్థ క్వెస్ట్ స్కూల్ నందు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ఎన్సిసి లెఫ్టినెంట్ కల్నల్‌రిబేష్ సింగ్ జాతీయజెండాను ఆవిష్కరించారు. అలాగే బాలోత్సవం జెండాను ఉష గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత ఉషబాలకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రారంభ సభకు బాలోత్సవం ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ గోపి మూర్తి, జాయింట్ కలెక్టర్ పి దాత్రి రెడ్డి హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ ఈ బాలోత్సవం కార్యక్రమం ప్రారంభోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందని, హేలాపురి బాలోత్సవం కార్యక్రమాన్ని మన ఏలూరులో నిర్వహించుకోవడం ఎంతో అదృష్టం అని అన్నారు. చిన్నప్పుడు చదువుకోవడం, పరీక్షలు, ర్యాంకులు వీటితోనే సమయం సరిపోయేదనీ, పిల్లల మీద చదువు ఒత్తిడి మాత్రమే పెడితే సరిపోదని, పదవ తరగతిలో వందకి 100శాతం మార్కులు వచ్చినా జీవితంలో పైకి వస్తాంఅనే గ్యారెంటీ లేదని అన్నారు. ఎమ్మెల్సీ గోపి మూర్తి మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటినుంచి ఒక శాస్త్రీయ దృక్పథం అలవాటు చేస్తే దేశానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. ఈ బాలోత్సవ కార్యక్రమాన్ని ఐదు సంవత్సరాలనుంచి నిర్వహించడంఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. సంక్రాంతి మూడు రోజులు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చి, ఆకివీడులో 42 సంవత్సరాల నుంచి ఆటల పోటీలు నిర్వహిస్తుంటే దానికి సీఈఓ, డీఈవో అనుమతులు నిరాకరించి ఆఖరి క్షణంలో అనుమతులు ఇవ్వటం బాధాకరం అన్నారు. అనంతరం అతిథులు సిఆర్ రెడ్డి కళాశాల జనరల్ సెక్రెటరీ మాగంటి ప్రసాద్,నెక్స్ జన్ సంస్థ ఎండి అడిసుమల్లి వెంకట సుబ్రహ్మణ్యం, నాగ హనుమాన్ సంస్థ డైరెక్టర్ పి భాస్కర్ మాట్లాడుతూ ఈ పిల్లల సంబరాలకు తమ వంతు సహకారం అందిస్తామని, వచ్చే సంవత్సరం అవసరం అయితే తమ ప్రాంగణాలను ఉపయోగించుకోవచ్చు అని సూచించారు. బాలోత్సవం ఆహ్వాన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి గుడిపాడి నరసింహారావు మాట్లాడుతూ సిద్ధార్థ స్కూల్ డైరెక్టర్ కోనేరు సురేష్ బాబు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్ రవికుమార్, బాలోత్సవం నిర్వాహక కమిటీ అధ్యక్షులు అడుసుమల్లి నిర్మల, శ్రీ శ్రీ విద్యాసంస్థల అధినేత ఎం బి ఎస్ శర్మ, కల్చరల్ ఈవెంట్ కోఆర్డినేటర్ టీ మంగరాజు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ముస్తఫా అలీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జనవాణిలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయకర్



**మంగళగిరి/నర్సాపురం,మేజర్‌న్యూస్ :** జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన జనవాణి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రజల నుంచి వివిధ సమస్యలతో కూడిన ఫిర్యాదులను స్వీకరించారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత ఉన్నత. అధికారులను ఆదేశించారు.

# జెడ్‌పి హై స్కూల్లో పలు క్రీడా కోర్టుల నిర్మాణానికి శంకుస్థాపన




**- ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న విప్ బొలిశెట్టి, బాబ్జి,తాతాజీ**

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం నియోజకవర్గం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ నందు నూతనంగా నిర్మించబోతున్న పలు క్రీడాకోర్టులకు శుక్రవారం ప్రజా ప్రతినిధులతో కలిసి బొలిశెట్టి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ పూర్వం విద్యార్థినీ విద్యార్థులు మరియు దాతల సహాయ సహకారాలతో సుమారు 50 లక్షలు అంచనా వ్యయంతో తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ పూర్తిగా చదును చేయించిన అనంతరం గ్రాస్, బ్యాట్మింటన్, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్ కోర్టు, మరియు రన్నింగ్ ట్రాక్ లను నిర్మించడానికి సహాయ సహకారాలు అందిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సరవేగంగా విస్తరిస్తున్న తాడేపల్లిగూడెం పట్టణానికి ఈ క్రీడా ప్రాంగణం ఎంతో ప్రాధాన్యతమైనదని పేర్కొన్నారు. ఈ స్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులకు రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని ఎవరన్నా దాతలుఉంటే స్కూల్‌కమిటీ మెంబర్స్ కు సహకరించవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, కూటమి నాయకులు వలవల మల్లికార్జునరావు, ఈతకోట తాతాజీ,ఎన్వి సత్యనారాయణ,పైబోయిన వైదేహి,గొర్ల మహారాజ్, వీర్ల శివ, కర్రి సత్యనారాయణ, మెరుగు రాజగోపాల్, సోమా శంకర్,జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి,పైబోయిన వెంకటరామయ్య,పైబోయినరఘు,అడపా ప్రసాద్,మైల వరపు రాజేంద్ర ప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, గుండుమోగుల సురేష్, అడ్డగర్ల సూరి,చేపల రమేష్, నల్లగంచు రాంబాబు, పిడుగు రామ్మోహన్, బైనపాలెపు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**- నిత్యాన్నదానానికి రూ.25 వేలు అందించిన నాగరాణి**




**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వారి మాతృమూర్తితో కలిసి శుక్రవారం మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానాన్ని సందర్శించారు. తొలుత ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా,ఆలయ కార్య నిర్వహణ అధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ అంతరాలయానికి తోడ్కొని వెళ్లారు. ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ ఆశీర్వచనం మండపం నందు జిల్లా కలెక్టర్ ను ఆశీనులను చేసి వేద పండితులు ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలను అందజేయగా, ఆలయ కార్యనిర్వహణాధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రూ.25 వేలు అందించారని ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ సి.నాగరాణిని సత్కరించారు.

# పాడి-పంట రైతులకు రెండు కళ్ళు

**- ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి**



**పెదవేగి, మేజర్ న్యూస్:** పాడి- పంట రైతుకు రెండు కళ్ళు. పంటల సాగుతోపాటు పాడి ఉంటేనే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతారు. రైతుల ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం పశుపోషణకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ రైతులను ప్రోత్సహిస్తోందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం పెదకడిమిలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఆయన లేగ దూడల అందాల పోటీలను పరిశీలించారు. ఈ పోటీల్లో ఎంపికైన లేగదూడలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదిగితేనే సమాజం బాగుంటుందని, ఆ దిశగా రైతులను ప్రోత్సహించడానికి అనువుగా ప్రభుత్వం పశు పోషణ ప్రోత్సాహకాలు అందిస్తోందని చెప్పారు. ఉచిత పశు ఆరోగ్య ఇబిరాలు ఏర్పాటు చేసి, ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం, వ్యాధినిరోధక టీకాలను వేయించడం చేస్తుందని చెప్పారు. పాల ఉత్పత్తిలో పెదకడిమి గ్రామం ఉమ్మడి రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉందని, వారికి మరింత ప్రోత్సాహం అందిస్తే రికార్డు స్థాయిలో పాల దిగుబడిని సాధించి, ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ గోవిందరాజులు, సహాయ సంచాలకుడు డాక్టర్స్ మోహన్బాబు, ఎంపీడీవో పి.శ్రీనివాస్, గ్రామసర్పంచ్ కొసరాజు బలరామకృష్ణచౌదరి, ఎంపీటీసీ సభ్యుడు చల్లగొళ్ళ గోపాలకృష్ణ, నీటిసంఘం,అద్యక్షుడు ఉండవల్లి వెంకటేశ్వరరావు, కొప్పాక గ్రామ సర్పంచ్ పరాశరం భాస్కర దీక్షితులు, పార్టీ నాయకులు కొసరాజు వరప్రసాద్ బొధున సుదాకర్ ఉండపల్లి రమేష్, రాము. రాంబాబు, రంగారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు మంత్రి నారా లోకేష్





పెనుగొండ,మేజర్‌న్యూస్: తాత వారసత్వాన్ని పునికిపుచ్చుకొని తండ్రికి తగ్గ తనయుడిగా తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని అందుకుని, యువగళంపాదయాత్రతో ప్రభంజనం సృష్టించి అందరి ఆదరాభిమానాలు పొందిన యువకిశోరం, ప్రజాసేవకై అనునిత్యం అంకితభావంతో పనిచేస్తూ, 2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మనరాష్ట్ర విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, మానవ వనరులు అభివృద్ధి శాఖల మంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,నారా లోకేష్‌కి జన్మదిన సందర్భంగా యువ నాయకులు పీతాని వెంకట్ ఆధ్వర్యంలో పెనుగొండ పట్టణ యువత పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు,పేషేంట్ లకు పళ్ళ, బ్రెడ్,బిస్కెట్స్ ,పిల్లలకు బెడ్ షీట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండా ప్రసాద్, బైరిశెట్టి నవీన్, కట్టా గణేష్, రామోజు కిషోర్, పచ్చిగోళ్ళ నితిన్ బాబీ, యానాపు సత్తిబాబు, బంగారు బాలాజీ,చలుమూరి శేఖర్, ఉద్దగిరి దత్తు, తుమ్మలపల్లి రవి,షేక్ సుజాయిద్దీన్,మార్నా ప్రసాద్, భీమడోలు దుర్గారావు, సిలం శేఖర్,షేక్ బాబ్జి, చాలుమూరి శ్రీను,బొద్దురి మణికంఠ, ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వశిష్ట గోదావరి పెరుగులంక భూములు పేదలకు పంచాలి : సిపిఎం




పెనుగొండ,మేజర్ న్యూస్: సిద్ధాంతం గోదావరి మధ్య లంక వెంబడి పెరిగిన సుమారు 200 ఎకరాలు పేదలకు పంచాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గురువారం సిపిఎం పార్టీ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో మండల బృందం గోదావరి పరివాహక ప్రాంతంలోని లంక భూములలో పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కే గోపాలన్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పెరుగు లంక భూములను పంచాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న సందర్భం లేదని విమర్శించారు. సిద్ధాంతం గ్రామంలో వందలాది నిరుపేద కుటుంబాలకు కాయ కష్టం తప్ప సెంటు సాగు భూమి లేని దుస్థితి ఉందన్నారు. ఇటీవల తూర్పుగోదావరి జిల్లా నుండి పల్లె పాలెం గ్రామానికి చెందిన కొందరు రైతులు సుమారు 50 ఎకరాలు లంక భూమి ఆక్రమించుకుని సాగు చేస్తున్నారు. ఇప్పటికే సుమారు 400 ఎకరాలు పట్టా సాగుదారులు ఉంటున్న భూముల వెంబడి ఉన్న 200 ఎకరాలను పేదలకు పంచడం ద్వారా వారికి పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలని సిపిఎం డిమాండు చేస్తున్నదనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి షేక్ పాదుషా, మండల కమిటీ సభ్యులు కప్పల రత్నరాజు, ఆవుల శ్రీనివాసరావు, గుమ్మడి భాను తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిరోధంపై అవగాహన ర్యాలీ



పాలకొల్లు,మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించామని, పర్యావరణాన్ని కాపాడాలి అంటూ నరసాపురం ఆర్డీవో దాసి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం పాలకొల్లు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం పెరిగిపోవడంతో జబ్బులు వస్తున్నాయని చెప్పారు. దీనిని అరికట్టవలసింది మనమే అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాయని ప్లాస్టిక్ నిషేధించాలని కోరుతున్నాయని చెప్పారు. ఫిబ్రవరి ఒకటి నుంచి పాలకొల్లు పట్టణంలో ప్లాస్టిక్ నిషేధిస్తున్నట్లు చెప్పారు. దీనికి అన్ని వర్గాలు సహకరించాలని కోరారు. ఇంకా మున్సిపల్ కమిషనర్ విజయసారథి, ఛాంబర్ కార్యదర్శి కఠారి నాగేంద్ర కుమార్, కోకోనట్ మర్చెంట్స్ కార్యదర్శి ఇనుకొండ తాతాజీ, ప్లాస్టిక్ విభాగం నుంచి సలాది రజనీ కుమార్ పాల్గొన్నారు.

## జీ తెలుగు సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం

## జనవరి 27న ప్రారంభం సోమవారం - శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు!




ఏలూరు,మేజర్ న్యూస్: జీ తెలుగు ఛానల్ ఆరంభం నుంచి ఆసక్తికరమైన అంశాలతో, ఆకట్టుకునే కాన్సెప్ట్‌తో ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలను అందిస్తూ తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచుతోంది. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్‌తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు మరో కొత్త సీరియల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుంది. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో! ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ త్రిపుర (తన్వియ) అనే ఒక స్కూల్ టీచర్, వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ(చందు గౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోంది. కారు ప్రమాదంతో మానసిక వైకల్యానికి గురైన బాలకృష్ణ ఆరోగ్యం బాగుపడేందుకు అతణ్ని రామాపురం తీసుకొస్తారు. కుటుంబ బాధ్యతలతో సాగుతున్న త్రిపుర జీవితం బాలతో ఎలా ముడిపడుతుంది? బాల ఆరోగ్యం బాగుపడేందుకు త్రిపుర ఏం చేసింది? ఇద్దరి జీవితాల్లో వచ్చే సమస్యలేంటి? అనే విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ని మిస్ కాకుండా చూసేయండి! ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. చందు గౌడ, తన్వియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ముంతాజ్, లక్ష్మణ్, ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కల్యాణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ మీరూ తప్పక చూడండి!

## ఎన్డీఏ కూటమిలో మంత్రి లోకేష్ ముఖ్య భూమిక



కలిదిండి,మేజర్ న్యూస్, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడడంలో నారా లోకేష్ ముఖ్య భూమిక పోషించారని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో నారా లోకేష్ 42వ జన్మదిన సందర్భంగా కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ గత వైయస్ జగన్మోహన్ రెడ్డి దుర్మార్గ పాలనపై నారా లోకేష్ అనేక ప్రజా పోరాటాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టగుంట అభివృద్ధి కమిటీ చైర్మన్ అంద్రాజు దుర్గారావు,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్లా రాజు, కూటమి నాయకులు నల్లమోతి వెంకటేశ్వరరావు,తిరుమాని గోపాలకృష్ణ,రేవు గణపతి, తిరుమల శెట్టి ఈశ్వరపరసరాముడు, కోకా తాతయ్య, దున్నా సత్యనారాయణ, వాతాడి సత్యనారాయణ, పొన్నాల కొండలరావు, తిరుమాని చిన్నికృష్ణ, కోపనాతి శీను, కొల్లాటి గోకనేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు





పెనుగొండ, మేజర్ న్యూస్: నారా లోకేష్ ప్రారంభించిన యువగళంతో రాష్ట్రం దశాదిశ మారిందని పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామల సోని పేర్కొన్నారు. టీడీపీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 42 వ జన్మదినోత్సవ వేడుకలు పెనుగొండ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్‌ను కట్ చేసి నారా లోకేష్‌కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సర్పంచ్ శ్యామలా సోనీ మాట్లాడుతూ వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న నారా లోకేష్, అధికారంలోకి వచ్చిన తర్వాత తన పుట్టినరోజున కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం దావోస్ లో పర్యటిస్తున్నారని గుర్తు చేశారు. పెనుగొండ టీడీపీ కార్యదర్శి వేంద్ర రాము మాట్లాడుతూ పాదయాత్రలో తాను ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడ్డాక ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న యువనాయకుడు లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ టీడీపీ అధ్యక్షులు కటికి రెడ్డి నానాజీ,రొక్కాల సురేష్ ,కౌరు శ్రీను,వేంద్ర మురళి,చింతలపూడి రాంబాబు,నూలి గణేష్, తుమ్మల పల్లి రవి,మల్లుల అప్పారావు,పెచ్చెట్టి నాగరాజు, షేక్ సుజీయాయుద్దిన్, షేక్ బాబ్జి, చీకట్ల స్టాలిన్, పలివెల జాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురంలో జాతీయ బాలికల దినోత్సవము



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ : మహిళా శిశు సంక్షేమ శాఖ మొగల్తూరు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండలంలోని సీతారామపురం సౌత్ గ్రామంజిల్లా పరిషత్ హై స్కూల్‌లో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూబాలికలకు సమాన అవకాశాలు ఇవ్వడమే కాకుండా జీవితంలో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు,విద్య వనరులు వారికి అందించబడే లక్ష్యం అని అన్నారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా బాలికలకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్వాడీ కార్యకర్తలు ఎన్.వీ.ఎల్ జయకుమారి, కే.రాము,కే. దేవదర్శిని,పి.నందిని,ఐ. నిర్మలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# త్యాగరాజ కీర్తనలు ప్రతి ఒక్కరూ ఆరాధించాలి






**తణుకు,మేజర్ న్యూస్:** ప్రముఖ వాగ్గేయకారుడు త్యాగరాజ కీర్తనలను ప్రతి ఒక్కరూ ఆరాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. తణుకు శ్రీ రామకృష్ణ సేవాసమితి భవనంలో సద్గురు త్యాగరాజ ఆరాధన ఉత్సవ సొసైటీ ఆధ్వర్యంలో జనవరి 24 నుండి జనవరి 29 వరకు నిర్వహించనున్న సద్గురు త్యాగ రాజ ఆరాధన సంగీత ఉత్సవములు తొలి రోజున ప్రారంభ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తణుకులో 86 సంవత్సరాలుగా సద్గురు త్యాగరాజ ఆరాధన సంగీత మహోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించడం అభినందించదగిన విషయం అన్నారు. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో త్యాగరాజ కీర్తనలు ఉంటాయని, సంగీత ప్రియులకు ఎంతో మనో ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. 60 సంవత్సరాల క్రితం స్వర్గీయ ఇంగుర సీతారామయ్య ప్రారంభించిన సంగీత ఉత్సవాలను, గత 25 సంవత్సరాల నుండి స్త్రీలే నిర్వహించడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. ప్రముఖ వాగ్గేయకారుడు త్యాగరాజును స్మరించుకుంటూ సంవత్సరానికి ఒకసారి జరిగే సంగీతోత్సవాలు మన జిల్లా తణుకు పట్టణం నందు నిర్వహించుకోవడం,ఈ కార్యక్రమానికి నేను ముఖ్యఅతిథిగా పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవ సొసైటీ అధ్యక్షులు చిలుకూరి లక్ష్మీ సుజాత, సెక్రటరీ జీడిగుంట శర్వాణి, ట్రెజరర్ ఇందిరా, జాయింట్ సెక్రెటరీ బంక వసుంధర, సభ్యులు గమిడి సరోజ, పూర్వ అధ్యక్షులు మల్లెల భద్రమ్మ, కార్యదర్శి బమిడి కమలాదేవి, పట్టణంలోని సంగీత ప్రియులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ లావాదేవీల గురించి తెలుసుకోవాలి



**బీమడోలు,మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ లావాదేవీల గురించి, డిపాజిట్ ఖతాల గురించి పూర్తిగా తెలుసుకోవాలని జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి.నీలాద్రి అన్నారు. స్థానిక గీతాంజలి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా, డిపాజిటర్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలాద్రి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 పై అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియా ,అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే కాల్స్ ,మోసపూరిత ఈ మెయిల్స్ పట్ల జాగ్రత్త వహించి నష్టపోకుండా ఉండాలని ముఖ్యంగా విద్యార్థులు అందరూ దీని మీద అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.బ్యాంకు ఉత్పత్తులను ఉపయోగించాలి.బ్యాంకింగ్ సేవలను తెలివిగా ఉపయోగించాలి' అని తెలియజేసారు.

రిసోర్స్ పర్సన్లు వై.బాబురావు, ఎన్. అనిల్, బి.చెన్నరావు, పి.శ్రీనివాసరావు, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ డైరెక్టర్ వి. ఆంజనేయులు, జిల్లా కోఆర్డినేటర్ నాదెళ్ల. అనిల్, ప్రభృతులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అధ్వర్యములో, ప్రాజెక్టు డైరెక్టర్ వి. ఆంజనేయులు,ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణ లో నిర్వహించారు.

## బాలికల పట్ల వివక్షత తగదు



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మధ్యాహ్నం కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా సమాజంలోని కొన్ని ప్రాంతాల్లో, వర్గాల్లోబాలికలపట్లవివక్షత కొనసాగుతుందని తద్వారా అనంతర కాలంలో అది సామాజిక అనర్థాలకు దారితీస్తుందని అన్నారు. బాలికలను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రాంబాబు,వివిధ విభాగాల అధ్యాపకులు కె అజయ్ కుమార్ వి వెంకట్రావు,ఎస్ పరమేశ,డాక్టర్ ఎం విజయ్ కుమార్,ఎం కృష్ణ చైతన్య, టి వెంకట దుర్గాప్రసాద్,ఎస్ సుస్యలత,డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నేత దాలినాయుడు మృతికి పలువురి సంతాపం





ఏలూరు,మేజర్న్యూస్: సిపిఐ ఏలూరు ఏరియా సీనియర్ నాయకులు ఏఐటియుసి నాయకులు చింతల దాలినాయుడు (86) మృతికి సిపిఐ ఏఐటియుసి నాయకులు పలు ప్రజా సంఘాలనాయకులు తీవ్ర సంతాపం తెలిపారు. స్థానిక సత్రంపాడు ఎంఆర్సి కాలనీ వద్ద తన స్వగృహంలో అనారోగ్యంతో చింతల దాలి నాయుడు శుక్రవారం మరణించారు. దాలి నాయుడు భౌతికకాయంపై సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ సిపిఐ పతాకాన్ని ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు ఏఐటియుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య దాలి నాయుడు భౌతిక కాయంపై పుష్ప మాలలు వేసి జోహార్లు అర్పించారు.

ఏఐటియుసి జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బజంత్రీ శ్రీనివాసరావు ఏపీ ప్రజానాట్యమండలి నాయకులు పల్లి వెంకటనారాయణ, పాటూరి నాగేశ్వరరావు చేనేత కార్మిక సంఘం నాయకులు బల్ల కనకదుర్గారావు, ఎర్ర వెంకటేశ్వర్లు సిపిఐ నాయకులు కొండేటి బేబీ ఎం విజయ ఏలక్ష్మీ ఇందిరా జి స్వాతి కె రాంబాబు తదితరులు భౌతిక కాయంను సందర్శించి నివాళులర్పించారు. దాలి నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చింతల దాలి నాయుడు ఏలూరు జూట్ మిల్లు లో ఏఐటియుసి నాయకుడుగా సుదీర్ఘకాలం పనిచేశారని ఏలూరు కొత్తపేట సిపిఐ కార్యదర్శిగా పనిచేసి ప్రస్తుతం సత్రంపాడు ఎంఆర్సి కాలనీ సిపిఐ కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ నిర్మాణానికి, ఎఐటియుసి నిర్మాణానికి ఎంతో కృషి చేశారని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య దాలి నాయుడు మృతదేహాన్ని సందర్శించి పుష్పమాలవేసి నివాళులర్పించారు.

## పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ధారణ



ఏలూరు,మేజర్ న్యూస్: 2025-26కు సంబంధించి వివిధ పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ను నిర్ధారించినట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యవసాయ, మత్స్యశాఖ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖలకు సంబంధించివివిధరకాలరుణాల మంజూరు కోసం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ను నిర్ధారించినట్లు చెప్పారు. వివిధ పంటలు, పాడి పశువుల పెంపకానికి, చేపల పెంపకానికి సంబంధించి పెంచిన రుణపరపతి వివరాల ప్రతిపాధనలను రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీకి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిసిసిబి సిఇఓను ఆదేశించారు. సమావేశంలో డిసిసిబి సిఇఓ తిలక్ నారా, నాబార్డ్ డిడిఎం పి. అనీల్ కాంత్,ఎల్ డిఎం డి.నీలాధ్రి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.కె. హబీబ్ భాషా, ఉద్యానశాఖ డిడి ఎస్. రామ్మోహన్, సెరీకల్చర్ డిడి డి. వాణి, ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, కూరగాయల రైతుసంఘం జిల్లా ప్రెసిడెంట్ కట్టా భాస్కరరావు, కొబ్బరి రైతు సంఘం నాయకులు ఘంటా పాపారావు, పశుసంవర్ధకశాఖ, మార్కెటింగ్ అధికారులు, పలువురు బ్యాంకు కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సిగ్నల్ లైట్లు

**- రహదారి ప్రమాదాల నివారణకు సింగిల్ లైట్లు ఏర్పాటు**



**కైకలూరు,మేజర్ న్యూస్,** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొల్లేరు పెద్దింట్లమ్మ వారి యొక్క గుడికి వెళ్లే మార్గం పల్లె వాడ నుండి పెద్దింట్లమ్మ వారి గుడి వరకు వెళ్లే మార్గంలో నిర్మించిన బ్రిడ్జిపై ఎటువంటి ప్రమాదాలు ఇబ్బందులు కలగకుండా ఉండేలాగా ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు కొరకు కైక లూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి. రవికు మార్, ఎస్సై రాంబాబు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సిగ్నల్ లైటిం గ్స్ను ఏర్పాటు కొరకు నిపుణులతో సన్నాహాలు చేసినారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగముగా జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ డిఎస్పి డి శ్రావణ్ కుమార్ ఆదేశాలపై పెద్దిం ట్లమ్మ గుడి ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు అనువుగా నిర్మిం చిన వంతెనపై వాహన రాకపోకలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బం ది కలగకుండా ఉండేలాగా విజయవాడ , హైదరాబాద్ ప్రాంతాల నుంచి నిపుణులను రప్పించి వారితో క్షేత్రస్థాయిలో అక్కడక్కడ రహదారి ప్రమాదాల నివారణ కొరకు సిగ్నల్ లైట్లును ఏర్పాటు చేయాలని విషయాలపై సన్నాహ కార్యక్రమాలు నిర్వహించారు.

## హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** హెల్మెట్ లేకుండా వాహనదారులు డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని ఇరగవరం సబ్ ఇన్స్పెక్టర్ జానా సతీష్ అన్నారు. ఇటీవల కాలంలో వాహన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని దీనికి కారణం నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడమే అన్నారు. ప్రమాదల నియంత్రణకు పోలీస్ యత్రాంగం ఎంత కృషి చేసినా ప్రజలలో చైతన్యం లేదన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తున్నారు. దీనిపై కఠినం చర్యలు తీసుకుంటామన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే పోలీస్ కేసులుతో పాటు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. వాహనాలు సిజ్ చేయడమే కాకుండా తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు.

పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు.హెల్మెట్ ధరించి వాహనాలు నడిపినా ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాపాయం తప్పుతాదన్నారు. అందరూవాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# సురక్షిత హెల్మెట్ తప్పనిసరి - 1 నుండి ప్రభుత్వ ఉద్యోగులతో అమలు

**- జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశంలో కలెక్టర్,ఎస్పీ**





**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు వాహనాలపై వచ్చే ఉద్యోగులు ఫిబ్రవరి 1 నుంచి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రావల్సిందేనని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ కె.పి.ఎస్.కిషోర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి రహదారి భద్రతా, రోడ్డు భద్రతా వారోత్సవాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ హెల్మెట్ ధారణపై మరింత విస్తృత చర్యల్లోభాగంగా తొలిగా ప్రభుత్వ కార్యాలయాలకు వాహనాలపై వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రావాలనే నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమలు అమలు చేయాలన్నారు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తేనిబంధనలమేరకుచర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రత నిబంధనలను ప్రజలతోపాటు అధికారులు కూడా తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యాలయాల్లో ఉద్యోగులందరూ విధిగా హెల్మెట్ ధారణపై సూచించిన మేరకు రావల్సివుంటుందన్నారు. అదే విధంగా కళాశాలలకు వచ్చే విద్యార్థులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి రవాలనే నిబంధన ఆయా యాజ మాన్యాలు అమలుచేయాలన్నారు. కళాశాలకు వచ్చే వాహనదారులు హెల్మెట్ ధరించి రాకపోతే నో ఎంట్రీ అని స్పష్టం చేయాలన్నారు. ఒకటికి రెండుసార్లు తొలిగా హెచ్చరించి తదుపరి కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఆయా కళాశాలల్లో నోహెల్మెట్–నోఎంట్రి విధానం అమలు అవుతున్నదీ లేనిదీ సంబంధిత అధికారులు పరిశీలించాలన్నారు. ఈ విషయంపై ఆయా కళాశాలల యాజమాన్యాల తో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆర్ టి సి బస్సులను స్పీడ్ పరిమితి దాటి వేగంగా నడిపితే సంబంధిత ఫోన్ నెంబరుకు సమాచారం అందించాలనే స్టిక్కర్లను ప్రతి బస్సుపై అతికించాలని తదుపరి రోడ్డు భద్రత కమిటీ సమావేశానికి ఈ చర్యలు పూర్తిచెయ్యాలని ఆర్ టిసి అధికారులను ఆదేశించారు. సత్రంపాటు బ్రిడ్జివద్ద రోడ్డు వెడల్పుకు అవసరమైన మార్గాలను అన్వేషించి ప్రతిపాధనలు అందించాలని ఆర్అండ్‌బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్ మాట్లాడుతూ హెల్మెట్ తప్పనిసరి అని లేదంటే ఎంట్రీ నిషిద్ధం అనే అంశాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, విద్యా సంస్థల్లో ఖచ్చితంగా అమలుచేసి మిగిలిన ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. కొంతమంది డ్రైవర్ల అర్.టి సి బస్సులను అతివేగంగా నడుపుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. కొన్ని మోటారు షోరూంలలో మోటారు బైక్ లకూ మోడిఫై చేసిన సైలెన్సర్లు, అత్యంత కాంతినిచ్చే లైట్లను అమర్చుతున్నారన్న అంశం తమ దృష్టికి వచ్చిందని ఇటువంటి వాటిని నియంత్రించేందుకు రవాణాశాఖ అధికారులు ఆయా మోటారు షోరూం లను తనిఖీ చేయాలని సూచించారు. సమావేశంలో ఇన్ ఛార్జి ఉప రవాణా కమీషనరు కె.ఎస్.ఎం.వి. కృష్ణారావు, జంగారెడ్డిగూడెం ఆర్డివో మహ్మద్ మదాని, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్ మోషే, జిల్లా ప్రజా రవాణాధికారి వరప్రసాద్, మున్సిపల్ కమీషనరు ఎ.భానుప్రతాప్, డిఎంహెచ్ఓ డా.మాలిని, మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్‌బిశేఖర్,ఎండివిఠల్,ఆజీంరాబద్ద, జి.స్వామి,కళ్యాణి, నరేంద్రబాబు, పలువురు ఎన్ హెచ్ అధికారులు, పోలీస్, రవాణా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజుకు చేరిన అంతర్జాతీయ వెభినర్



**కైకలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక వై.వి.ఎన్.ఆర్ ప్రభుత్వ కళాశాలలో జరుగుతున్న అంతర్జాతీయ వెభినర్ రెండవ రోజుకు చేరుకుంది. డాక్టర్ ఎన్ అరుల్ మణికందన్ పోస్ట్ డాక్టరేట్ ఫెలో సిటీ యూనివర్సిటీ ఐర్లాండ్ వారు పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ జలాల నుండి బయో ప్లాస్టిక్ పదార్థాల తయారీని గురించి వివరించారు. జి.జశ్య ఓ మాట్లాడుతూ ఇజ్రాయిల్ ఇన్స్టిట్యూట్ వారు హరిత భవిష్యత్ కొరకు ఉపయోగించే పదార్థాల గురించి తెలిపారు. వీర బ్రహ్మచారి కృష్ణ యూనివర్సిటీ ముగింపు సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సృష్టిలో ఉన్న పదార్థాలు మానవ మనుగడకు అభివృద్ధికి తగు విధంగా ఉపయోగించటంలో పరిశోధనలు ఎంతగానో దోహదపడతాయని తెలియజేశారు. భవిష్యత్తులో సముద్ర సంపదను కూడా పదార్థాల తయారీకి ఉపయోగించటంలో ఇంకా లోతుగా పరిశోధనలు జరగాలని తెలిపారు. ప్రిన్సిపల్ వై శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనా రంగంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఉదయ ప్రకాష్, నల్లూరి శ్రీనివాసరావు, కె రమేష్, జల బాబు, ఆర్ ప్రసన్న బాబు, జి గిరిబాబు, పాల్ దివాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పనవీడు జెడ్‌పి స్కూల్ విద్యార్థులకు పతకాల పంట



**ఏలూరు,మేజర్ న్యూస్:** మదర్ థెరిసా ఆర్ట్ అకాడమీ మండపేట అంబేద్కర్ కోనసీమ జిల్లా వారు నిర్వహించిన డ్రాయింగ్ ,డాన్స్ కాంపిటీషన్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పనవీడు విద్యార్థులు విజేతలుగా నిలిచారు. డ్రాయింగ్ పోటీల్లో 7 గురు విద్యార్థులకు బంగారు పతకాలు, డాన్స్ పోటీల్లో 6 గురు విద్యార్థులకు బంగారు పతకాలు వచ్చాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట పుష్పావతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాహిత్య, సాంస్కృతిక, కళా రంగాల్లో బాల్యం నుండే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. చిత్రలేఖన ఉపాధ్యాయులు ఎన్.రజనీ కాంత్ మాట్లాడుతూ విద్యార్థులు చిత్ర లేఖనంలో రాణి0చడం వలన భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు.బంగారు పతకాలు గెలుపొందిన వారిలో ఎం.నవీన్ ఆరో తరగతి కే.చంద్రిక జి.మాధురి శ్రీ ఏడో తరగతి ఏం.రమ్యశ్రీ 8వ తరగతి,బి .భవ్య, బి.రేవతి, కే.ధరణి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమరావతి, సారధి,బాబీ, జయ లక్ష్మి, పరమేశ్వరి,విద్యార్థులు పాలుగొన్నారు.

# బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలపై అవగాహన




**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక జి వి ఎస్ వి ఆర్ యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదీన బాలిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలను గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రారంభించబడినది, బాలికల రక్షించటం. పిల్లల లింగ నిష్పత్తిలో,బాలికలకు ఆరోగ్యకరమైన సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించటం ప్రధానం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భవాని దుర్గ. చంద్రకళ. బాలికలు పాల్గొన్నారు.

# బాలికల బంగారు భవిష్యత్తును కాపాడవలసిన బాధ్యత అందరి పై ఉంది

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్:** జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ బాలికల బంగారు భవిష్యత్తును కాపాడవలసి బాధ్యత మనందరి పైన ఉందని,బాలికల భద్రత,ఆరోగ్యం,విద్యపై అందరూ బాధ్యతగా మెలగాలన్నారు. బాలికలు అందరూ బడిలో ఉండి చదువుకోవడం ద్వారా సమాజం ప్రగతి పదంలో నడుస్తుంది అన్నారు. నేటి బాలలే రేపటి భవిష్యత్తు నిర్దేశకులు అన్నారు. వారి బాధ్యత తల్లిదండ్రులదే కాకుండా విద్యను బోధించే అధ్యాపకులతో సహా అందరూ బాలబాలికల భద్రత ఆరోగ్యం విద్యపై శ్రద్ధ చూపాలని కోరారు. బాలికలను హింసించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అట్టి వారు ఎవరైనా ఉంటే డయల్ 100 పోలీస్ శాఖ, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, ఎమర్జెన్సీ 112 నెంబర్లకు డయల్ చేసి కాపాడాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుజాత రాణి, డి.ఇ. ఓ. ఇ.నారాయణ, డి. సీ. పి.ఓ.ఆర్.రాజేష్, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీ. ఆర్.శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల పరిషత్ సర్వే సభ్య సమావేశం

**ఇరగవరం,మేజర్ న్యూస్ :** ఇరగవరం మండల పరిషత్ సర్వే సభ్య సమావేశం ఈ నెల 25న ఏర్పాటు చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ చెప్పారు. ఈ సమావేశంలో మండల పరిషత్ వార్షిక ప్రణాళిక, అభివృద్ధి పనులపై చర్చ,సూచనలు తదితర అంశాలపై అజెండా,తీర్మానం కార్యనిర్వహణ చర్చించి ఆమోదించనున్నట్లు చెప్పారు ఈ సమావేశం మండల ధ్యక్షులు అధ్యక్షతన జరుగుతాయని తెలిపారు.

# సిఎం పర్యటన ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్,ఎస్పి



**తణుకు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఫిబ్రవరి 1న తణుకు పర్యటనకు అనుకూలమైన పీఎంఏవై – ఎన్టీఆర్ నగర్స్ హౌసింగ్ లేఅవుట్లను, హెలిపాడ్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా పరిశీలించారు. తేతలి, మండపాక లేఔట్లను, ఎస్ ఎన్ వి ఎం పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని హెలి ప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష పీఎంఏవై– ఎన్టీఆర్ నగర్స్ గృహప్రవేశాలు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు పట్టణం నుండి ప్రారంభించేందుకు,ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి అందజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుటకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ పర్యటనలో జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, తాడేపల్లిగూడెం ఆర్డీవో కతీబ్ కౌసల్ భానో, తాహసిల్దార్ దండు అశోక్ వర్మ, హౌసింగ్ పీడీ వై.హరనాథ్, హౌసింగ్ డీఈలు పిచ్చయ్య, వెంకటరమణ, జిల్లా విద్యుత్ శాఖ అధికారి,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.